www.aksharadarbar.com
శనివారం 16, మార్చి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :41 | సంపుటి :02 | పేజీలు : 06 | వెల : 06

మోగిన నగారా!

తెలంగాణలో లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

మే 13న పోలింగ్.. జూన్ 4న కౌంటింగ్

కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నిక కూడా..

5

కరీంనగర్‌లో

రూ. 6 కోట్ల నగదు సీజ్

- ప్రతిమ హోటల్ లో పోలీసుల తనిఖీలు
- పోలీసులు, ఐటీ అధికారులతో కలిసి సోదాలు.

5

పొలిటికల్ లైఫ్ స్టైల్

సెంటర్ స్ప్రెడ్ లో..

ప్రగతి సిరి రేవూరి!

మృధు స్వభావి.. స్నేహ శీలి.. నిబద్ధతకు నిలువెత్తు రూపం.. ప్రజా సంక్షేమమే ఆయన లక్ష్యం.. అభివృద్ధి వైపే ఆయన పయనం.. ఆయన గమ్యం, గమనం ఒక్కటే.. ప్రగతి.. ప్రజా ఏజెండా తప్పా.. ఆయనకు వ్యక్తిగత ఏజెండాలు ఉండవు.. అభివృద్ధి కోసం ఎన్ని మెట్లు అయినా.. ఎక్కుతారు. ఎంతకైనా దిగుతారు. ప్రజాసేవ చేయాలనే స్వార్థమే.. కానీ తన కోసం సంపాదించుకోవాలన్న ఆరాటం మచ్చుకైనా కనిపించదు.. సాధారణంగా రాజకీయ నాయకులంటేనే రూ.కోట్లు కూడబెట్టుకుంటారనే అపవాదు ఉంది. కానీ, ఈయన మాత్రం అందుకు భిన్నం.. విలక్షణ, విజన్ ఉన్న నేతగా.. అనూహ్య రీతిలో రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఎర్రకోటలో పసుపు జెండా ఎగురవేసిన విజేయుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి.. రైల్వే కాంట్రాక్టర్ గా రాజకీయ రంగ ప్రవేశం చేసి అంచెలంచెలుగా ఎదిగారు. ప్రస్తుతం పరకాల ఎమ్మెల్యేగా, ప్రోటెం స్పీకర్‌గా ప్రజలకు సుపరిచితుడు. ఆయన రాజకీయ ప్రస్థానం, కుటుంబ నేపథ్యం, తదితర అంశాలపై 'అక్షర దర్బార్' స్పెషల్ స్టోరీ మీ కోసం..

– అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

ఓటమెరుగని కమ్యూనిస్టు యోధుడిని ఓడించిన ఘనత

విజన్ తో అభివృద్ధికి బాటలు వేసిన నేతగా గుర్తింపు..

ఫ్యాక్షనిజానికి తెర.. ప్రశాంతతకు ప్రాధాన్యం

వరుసగా రెండు సార్లు నర్సంపేటలో విజయం

- టీఆర్ఎస్ ఆవిర్భావంతో హ్యాట్రిక్ కు బ్రేక్..
- ఆ తర్వాత పట్టుదలతో మూడోసారి గెలుపు..
- రాజీనామాతో తెలంగాణ ఉద్యమంలో తనదైన ముద్ర..
- 610 జీవో, పీఏసీ చైర్మన్ గానూ కీలక బాధ్యతలు
- అనూహ్య పరిణామాల నడుమ కాంగ్రెస్‌లో చేరిక
- పరకాల నుంచి తొలిసారి బరిలో దిగి విజయబావుటా..
- సీనియర్లలో ఒకరిగా ప్రోటెం స్పీకర్ అవకాశం..
- వ్యక్తిగత ఏ జెండాకు దూరం.. ప్రగతే లక్ష్యం..
- రైల్వే కాంట్రాక్టర్ నుంచి ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రస్తానంపై 'అక్షర దర్బార్' కథనం..

ఊహించనిరీతిలో రాజకీయ రంగప్రవేశం.. ఎర్రకోటలో పసుపు జెండా ఎగురవేత

కవితకు రిమాండ్

- ఏడు రోజుల కస్టడీకి గ్రీన్ సిగ్నల్
- ఈ నెల 23 వరకు ఈడీ కస్టడీలోనే..
- బీఆర్ ఎస్ బిగ్ షాక్

6

అరెస్టుపై బీఆర్ఎస్ నిరసన గళం

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు
- నల్లజెండాలతో పాల్గొన్న నేతలు

2

ఏనుగు దిగి కారు వైపు..

- బీఎస్పీకి ఆర్ ఎస్పీ రాజీనామా
- బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ భేటీ..
- నాగర్ కర్నూల్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం..

5

తెరపైకి వాసుదేవ్!

- వరంగల్ ఎంపీ బీజేపీ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు
- ఏబీవీపీ, బీజేవైఎం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా చురుకైన పాత్ర
- 2009లో వర్ధన్నపేట నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ..
- వాసుదేవ్ వైపు మొగ్గు చూపుతున్న అధిష్ఠానం..

అక్షర దర్బార్, వరంగల్ : లోకసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో రాజకీయాలు హీటెక్కాయి. వరంగల్ పార్లమెంట్ స్థానం ఎస్సీ రిజర్వుడ్ కావడంతో అన్ని పార్టీలు గెలుపు గుర్రాలకు టికెట్ కేటాయించేందుకు కసరత్తు చేస్తున్నాయి. అయితే, ఈ సారి వరంగల్ లోస్సభ స్థానాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో బీజేపీ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. టికెట్ కేటాయింపు విషయంలో ముమ్మర కసరత్తు చేస్తోంది. యువత, స్థానిక నాయకులకే టికెట్ ఇవ్వాలన్న డిమాండ్ ఆశావహుల నుంచి బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో పరకాల పట్టణానికి చెందిన దుబాసి వాసుదేవ్ పేరు తెరపైకి వచ్చింది. దుబాసి వాసుదేవ్ ఏబీవీపీలో విద్యార్థి నాయకుడిగా, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించి, ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతున్నారు.

– 1990లో ఏబీవీపీలో చేరిన వాసుదేవ్విద్యార్థి నాయకుడిగా విద్యారంగ సమస్యలపై ఉద్యమించారు. ఈ క్రమంలో జైలుకు వెళ్లారు. 1993 పరకాల ఏబీవీపీ బాగ్ ప్రముఖ్గా నియామకమయ్యారు. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నెల్లూరులో ఏబీవీపీ ఫుల్ టైం వర్కర్గా పనిచేశారు. 1995లో పరకాల బీజేపీ అభ్యర్థిగా జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేశారు. కేవలం 170ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. 1995 నుంచి 1997 వరకు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా చేశారు. 1998 నుండి 2004 వరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా చేశారు. ఈ క్రమంలో దుబాసి వాసుదేవ్ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. అనేకమార్లు జైలు జీవితం గడిపారు. 2006లో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, 2007లో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా 2009లో బీజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎదిగారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో దుబాసి వాసుదేవ్కు 5వేలఓట్లు వచ్చాయి.

వాసు దేవ్కు మెరుగైన అవకాశాలు..

పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు సాగుతున్న నాయకుడిగా దుబాసి వాసుదేవ్ కు మంచి పేరుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్రెడ్డి, బీజేపీ నేత బండి సంజయ్.. తదితర పార్టీ కీలక నేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 2009 నుంచి 2011 వరకు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. అలాగే 2016 నుంచి ఇప్పటివరకూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా కొనసాగుతున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఎంతోమంది కార్యకర్తలకు చేదోడు వాదోడుగా ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ స్థానం నుంచి దుబాసి వాసుదేవ్ కు టికెట్ కేటాయిస్తే ఎలా ఉంటుందని అధిష్ఠానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మొదటి నుంచీ పార్టీ కుటుంబంగా ఉంటున్న వాసుదేవ్కు పలువురు పార్టీ పెద్దలు కూడా మద్దతుగా నిలుస్తున్నట్లు సమాచారం. ఢిల్లీలోనే మకాం వేసిన వాసుదేవ్.. టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవేళ మాల సామాజికవర్గానికి టికెట్ ఇవ్వాల్సి వస్తే.. దుబాసికే దక్కే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది.

మహిళా ఓటర్లే అధికం..

వరంగల్ లోక్ సభ స్థానం పరిధిలో 18,16,429 మంది ఓటర్లు

అక్షర దర్బార్, వరంగల్ : పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం శనివారం షెడ్యూలు విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఓటర్ల వివరాలను వెల్లడించా రు. వరంగల్ లోక్ సభ నియోజకవర్గంలో మొత్తం 18,16,429 మంది ఓట ర్లు ఉన్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రావీణ్య ప్రకటించారు. ఈ నియోజకవర్గంలోని ఓటర్లలో మహిళలే ఎక్కువగా ఉన్నారు. నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండడం విశేషం. మహిళలు 9,23,510, పురుషులు 8,92,527, ఇతరులు 392 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.

ELECTORAL INFORMATION :Warangal District FINAL (08-02-2024) Electors report

LA SEGMENT WISE ELECTORS INFORMATION							
Sl No	LAS No.	Name of the LA Segment	No of polling stations	Male	Female	Others	Total
1	99	Ghanpur (Stn) (SC)	290	124659	127948	1	252608
2	100	Palakurthi	294	126256	128533	13	254802
3	104	Parkal	239	108156	114105	2	222263
4	105	Warangal West	245	138594	143095	14	281703
5	106	Warangal East	230	124707	131428	339	256474
6	107	Waradhanapet (SC)	278	133524	138514	17	272055
7	108	Bhupalpalle	317	136631	139887	6	276524
		TOTAL	1893	892527	923510	392	1816429

కవిత అరెస్టుపై బీఆర్ఎస్ నిరసన

- ర్యాలీ, ధర్నా, రాస్తారోకో
- నల్లజెండాలు పట్టి నేతల నిరసన

అక్షర దర్బార్, హనుమకొండ: ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గం, మండల కేంద్రాల్లో ఆ పార్టీ కార్యకర్తలు ర్యాలీ, ధర్నా, రాస్తారోకో చేపట్టారు. నల్ల జెండాలతో నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించి శుక్రవారం ఈడీ అధికారులు హైదరాబాదులో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసి ఢిల్లీకి తరలించిన విషయం తెలిసిందే. కవిత అరెస్టుకు నిరసనగా ఆందోళనకు బీఆర్ఎస్ అధిష్టానం పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు శనివారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ పార్లమెంటు నియోజక వర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కడియం కావ్య, ఎమ్మెల్సీ సారయ్య, మాజీ ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, గండ్ర వెంకటరమణారెడ్డి, ముఖ్య నేతలు నాగుర్ల వెంకటేశ్వర్లు, సుందర్ రాజ్ యాదవ్ తదితరులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టును తీవ్రంగా ఖండించారు.

హనుమకొండలో నిరసనకు దిగిన బీఆర్ఎస్ నాయకులు

పరకాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన..

పరకాల, అక్షర దర్బార్ : బీఆర్ఎస్ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అక్రమంగా అరెస్టు చేయడంపై పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గ కేంద్రంలో నిరసనలు వెల్లువెత్తాయి. బీఆర్ఎస్శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, మండల అధ్యక్షుడు చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి, నడికూడ మండల అధ్యక్షుడు దూరిశెట్టి చంద్రమౌళి, మాట్లాడుతూ కవిత అరెస్టు అక్రమమని అన్నారు. సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న తరుణంలో ఆమెను ఎలా అరెస్టు చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఏడాదిన్నర కాలంగా కవితను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్ ను నైతికంగా దెబ్బతీసేందుకే దుర్మార్గపు చర్యలకు కేంద్రం పాల్పడుతోందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ చరిత్రను తెలిపే చిత్రం రజాకార్..

బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి

అక్షర దర్బార్, పరకాల : పరకాల ఉద్యమ చరిత్రను తెలిపూ చిత్రం రజాకార్ అని పరకాల బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి అన్నారు. శనివారం రజాకార్ చిత్రాన్ని పరకాల బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ తమ ప్రాంత ఉనికిని కాపాడుకునేందుకు ఎంతోమంది వీరులు రజాకార్లతో పోరాడి వీరమరణం పొందారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, కౌన్సిలర్ కొలనుపాక బద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, ముత్యాల దేవేందర్ , బీరం రాజి రెడ్డి, తడక విక్రమ్ గౌడ్, దాసరి వెంకన్న, కృపాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రజాకార్ చిత్రాన్ని వీక్షించిన బీజేపీ నాయకులు

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ..

అక్షర దర్బార్, మరిపెడ : మరిపెడ మండలం కేంద్రంలోని పద్మావతి డెంటల్ క్లినిక్ వైద్యుడు రాకేష్ ఆధ్వర్యంలో టీఎస్ మోడల్ స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు వంద పరీక్ష ఫ్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాకేష్ కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మృధు స్వభావి.. స్నేహ శీలి.. నిబద్ధతకు నిలువెత్తు రూపం.. ప్రజా సంక్షేమమే ఆయన లక్ష్యం.. అభివృద్ధి వైపే ఆయన పయనం.. ఆయన గమ్యం, గమనం ఒక్కటే.. ప్రగతి.. ప్రజా ఏజెండా తప్పా.. ఆయనకు వ్యక్తిగత ఏజెండాలు ఉండవు.. అభివృద్ధి కోసం ఎన్ని మెట్లు అయినా.. ఎక్కుతారు. ఎంతకైనా దిగుతారు. ప్రజాసేవ చేయాలనే స్వార్థమే.. కానీ తన కోసం సంపాదించుకోవాలన్న ఆరాటం మచ్చుకైనా కనిపించదు.. సాధారణంగా రాజకీయ నాయకులంటేనే రూ.కోట్లు కూడబెట్టుకుంటారనే అపవాదు ఉంది. కానీ, ఈయన మాత్రం అందుకు భిన్నం.. విలక్షణ, విజన్ ఉన్న నేతగా.. అనూహ్య రీతిలో రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఎర్రకోటలో పసుపు జెండా ఎగురవేసిన విజేయుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి.. రైల్వే కాంట్రాక్టర్ గా రాజకీయ రంగ ప్రవేశం చేసి అంచెలంచెలుగా ఎదిగారు. ప్రస్తుతం పరకాల ఎమ్మెల్యేగా, ప్రోటెం స్పీకర్ గా ప్రజలకు సుపరిచితుడు. ఆయన రాజకీయ ప్రస్థానం, కుటుంబ నేపథ్యం, తదితర అంశాలపై 'అక్షర దర్బార్' స్పెషల్ స్టోరీ మీ కోసం.. –అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

... పూర్ణచందర్

పొలిటికల్ లైఫ్ స్టైల్

ప్రగతి సిరి రేవూరి!

ఊహించనిరీతిలో రాజకీయ రంగప్రవేశం.. ఎర్రకోటలో పసుపు జెండా ఎగురవేత

ఓటమెరుగని కమ్యూనిస్టు యోధుడిని ఓడించిన ఘనత

విజన్ తో అభివృద్ధికి బాటలు వేసిన నేతగా గుర్తింపు..

ఫ్యాక్షనిజానికి తెర.. ప్రశాంతతకు ప్రాధాన్యం

వరుసగా రెండు సార్లు నర్సంపేటలో విజయం

కుటుంబనేపథ్యం..

ఉమ్మడి వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం కేశవ పురం గ్రామానికి చెందిన రేవూరి నారాయణ రెడ్డి, వజ్రమ్మ దంపతుల సంతానం ప్రకాశ్రెడ్డి. 1956లో సెప్టెంబర్ 1న ఆయన జన్మించారు. డిగ్రీ పూర్తి చేసిన రేవూరి సునందాదేవిని వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. తొలుత రైల్వే కాంట్రాక్టర్ గా ప్రారంభమైన రేవూరి ప్రస్థానం.. ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టారు.

రైల్వే కాంట్రాక్టర్ నుంచి ఎమ్మెల్యేగా..

రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంట్రాక్టర్ గా ప్రారంభమైన తన జీవితం అనూహ్యంగా రాజకీయాల వైపు అడుగేశారు. కాగజ్నగర్ ఎమ్మెల్యే నారాయణ ప్రోత్సాహంతో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. నాటి తెలుగు దేశం అధినేత చంద్రబాబు పిలుపు మేరకు టీడీపీలో చేరారు. 1994లో జరిగిన ఎన్నికల్లో నర్సంపేట నుంచి పోటీ చేశారు. కరుడుగట్టిన కమ్యూనిస్ట్, ఓటమెరుగని నేత ఎంసీపీఐ నేత మద్దికాయల ఓంకార్ పై పోటీ చేసి ఆయనను ఓడించారు. వరుస విజయాలతో దూసుకెళ్తున్న ఓంకార్ విజయాలకు బ్రేక్ వేసి నర్సంపేట రాజకీయ యవనికపై సరికొత్త చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత 1999 లో దొంతి మాధవరెడ్డిపై బరిలో నిలిచి రెండో సారి విజయం సాధించారు. 2001లో టీఆర్ ఎస్ ఆవిర్భావం తర్వాత 2004 జరిగిన ఎన్నికల్లో మరోసారి బరిలో నిలిచి టీఆర్ ఎస్ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డిపై ఓటమి పాలయ్యారు. 2009లో నర్సంపేట నుంచి బరిలో నిలిచి తన ప్రత్యర్థి దొంతి మాధవరెడ్డిపై విజయం సాధించారు. రేవూరి 2014లో తెలుగు దేశం నుంచి పోటీ చేసి ఇండిపెండెంట్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డిపై ఓడిపోయారు. 2018లో తెలుగు దేశం నుంచి వరంగల్ పశ్చిమ స్థానంలో పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం 2019 లో బీజేపీలో చేరారు. ఈ క్రమంలో 2023 లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చొరవతో కాంగ్రెస్ లో చేరారు. బీఆర్ ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిపై విజయం సాధించారు. చల్లా హ్యాట్రిక్ కే బ్రేక్ వేసి సరికొత్త చరిత్ర సృష్టించారు.

- టీఆర్ఎస్ ఆవిర్భావంతో హ్యాట్రిక్ కు బ్రేక్..
- ఆ తర్వాత పట్టుదలతో మూడోసారి గెలుపు..
- రాజీనామాతో తెలంగాణ ఉద్యమంలో తనదైన ముద్ర..
- 610 జీవో, పీఏసీ ఛైర్మన్ గానూ కీలక బాధ్యతలు
- అనూహ్య పరిణామాల నడుమ కాంగ్రెస్‌లో చేరిక
- పరకాల నుంచి తొలిసారి బరిలో దిగి విజయబావుటా..
- సీనియర్లలో ఒకరిగా ప్రోటెం స్పీకర్ అవకాశం..
- వ్యక్తిగత ఏ జెండాకు దూరం.. ప్రగతే లక్ష్యం..
- రైల్వే కాంట్రాక్టర్ నుంచి ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రస్తానంపై 'అక్షర దర్బార్' కథనం..

పదవులకు వన్నెతెచ్చిన నేత..

రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎన్నో రాజకీయంగా, పార్టీపరంగా ఎన్నో పదవులు చేపట్టి వాటికి వన్నెతెచ్చారు. నిబద్ధతగా పనిచేస్తూ తాను నమ్ముకున్న కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారు. వ్యక్తి ప్రయోజనాలు కాకుండా ప్రజా ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయకత్వంలో 19972000 వరకు తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులుగా, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచే పార్టీలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. పార్టీలో ఎంతో మందిని క్రమశిక్షణ గల కార్యకర్తలుగా తీర్చిదిద్దారు. 2000 నుంచి 2004 వరకు పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా పనిచేశారు. 2005 నుంచి 2012 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కొనసాగారు. 2014 నుంచి 2017 వరకు తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులుగా కొనసాగారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడికి అత్యంత సన్నిహితుల్లో రేవూరి ఒకరు. అంతేకాకుండా పార్టీ పదవులు కాకుండా మరెన్నో పదవులు చేపట్టారు. 610 జీవో చైర్మన్, 2002లో హై పవర్ కమిటీ చైర్మన్, ప్రజా పద్దుల సంఘం (పీఏసీ) చైర్మన్గా పనిచేసి నీతి నిజాయతి గల నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేంద్రం ప్రణబ్ ముఖర్జీ కమిటీ ఏర్పాటు చేసింది. ఆ సమయంలో రేవూరి ఢిల్లీ వెళ్లి తెలుగు దేశం తరుపున ఈ కమిటీ లేఖను అందజేశారు.

ఎర్రకోటలో ఎగిరిన పసుపు జెండా..

నర్సంపేటలో ఐదు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన మద్దికాయల ఓంకార్ ను ఓడించేందుకు ఆనాటి కాంగ్రెస్ అభ్యర్థి పెండం కట్టయ్య తీవ్రంగా ప్రయత్నించారు. ఓంకార్ ఆరాచకాలపై ఆయన పోరాటం చేశారు. కానీ ఆయన ఓడించలేకపోయారు. 1994లో తెలుగు దేశం పార్టీ మిత్ర పక్షాలతో కలిసి పోటీ చేసింది. ఈ క్రమంలో యువకుడు, రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తి కోసం టీడీపీ అన్వేషిస్తుంది. ఈ క్రమంలో రేవూరి గురించి తెలిసి.. టీడీపీ నుంచి పోటీ చేయాలని ఆయనను కోరింది. దీనికి ఆయన ఓకే చెప్పడంతో తెలుగు దేశం పార్టీ ఎంసీపీఐ నేత ఓంకార్ పై బరిలో నిలిపింది. ఓంకార్ ను ఓడించడం అంతా ఆషామాషీ కాదని చాలా మంది చెప్పినా.. రేవూరి ప్రకాశ్ రెడ్డి వెనుకడుగు వేయలేదు. ప్రత్యేక ప్రణాళికతో ప్రజల్లోకి వెళ్లారు. విజయమే లక్ష్యంగా ప్రచారం చేసి ఓంకార్ ను ఓడించాడు. ఆయన అప్రతిహత విజయాలకు బ్రేక్ వేసి నర్సంపేట చరిత్రలో సరికొత్త అధ్యయనానికి నాంది పలికారు. ఎర్రకోటలో పసుపు జెండా ఎగురవేయడంతో రేవూరి పై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరిగింది. అయితే, ఇక్కడ ఓంకార్ ఓడించాలని కంకణం కట్టుకున్న కాంగ్రెస్ సాధ్యం కానిది రేవూరికి మాత్రమే సాధ్యమైందని చెప్పవచ్చు. యోధాను యోధులకు సాధ్యం కాని అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. చరిత్ర పుటలో తనపేరు చిరస్థాయిగా లిఖించుకున్నారు.

మాఫియాలపై ఉక్కు పాదం..

గతంలో నర్సంపేటతోపాటు చుట్టు పక్కల మండలాల్లో గంజాయి, కలప అక్రమ రవాణా జోరుగా సాగేది. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమ రవాణాకు చెక్ పెట్టారు. తన బంధువులు, పార్టీ కార్యకర్తలు ఎవరైనా గంజాయి, కలప రవాణాలో పట్టపడితే వారిని కాపాడేందుకు ఎలాంటి పైరవీలు చేయకపోయేవారు. వారికి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని చెప్పేవారు. ఇలా నర్సంపేట డివిజన్ లో గంజాయి, కలప అక్రమ రవాణా చేస్తున్న మాఫియాపై ఉక్కుపాదం మోపారు. వాటి నివారణకు కృషి చేశారు.

ఫ్యాక్షనిజానికి చెక్

గతంలో పల్లెలు కక్షలు కార్పణ్యాలతో రగిలిపోయేవి. చర్యకు ప్రతి చర్య అన్నట్లు పల్లె, పట్నం అట్టడికిపోయేది. దీనివల్ల ఎన్నో కుటుంబాలు నష్టపోయాయి. ఎంతో మంది కేసుల పాలయ్యారు. ఇలాంటి ఫ్యాక్షనిజానికి చెక్ పెట్టేందుకు రేవూరి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు కదిలారు. ప్రత్యర్థులు ఎలాంటి చర్యలకు ఒడిగట్టినా శాంతియుతంగా సమస్యను పరిష్కరించాలని సూచించేవారు. తమ పార్టీ కార్యకర్తలు సంయమనం పాటించేలా వారిని కట్టడి చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో శాంతియుత వాతావరణానికి బీజం వేశారు. తప్పు చేసిన వ్యక్తి తనవాడైనా.. పరాయి వాడైనా చట్టం ప్రకారం ముందుకెళ్లాలని పోలీసులకు సూచించేవారు. ఇది కూడా ఫ్యాక్షనిజానికి చెక్ పెట్టేందుకు దోహం చేసిందని ప్రజలు పేర్కొంటున్నారు.

జాయింట్ కిల్లర్ రేవూరి..

వరుస విజయాలతో ఓటమెరుగని నేతగా పేరు తెచ్చుకున్న క్యమూనిస్ట్ యోధుడు మద్దికాయల ఓంకార్ ను ఓడించారు. ఆనాడు మిత్రపక్షలతో కలిసి ఎంసీపీఐ నేత ఓంకార్ విజయ పరంపరకు బ్రేక్ వేసి జాయింట్ క్లిలర్ అయ్యారు. ఆ ఎన్నికల్లో ఓంకార్ ను ఓడించి క్యమూనిస్టుల కంచుకోటపై పసుపుజెండా ఎగరేశారు. అంతేకాకుండా, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా కాంగ్రెస్ నుంచి పరకాల నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసి రెండు సార్లు విజయం సాధించి.. ముచ్చట మూడోసారి విజయతీరానికి చేరుకోవాలనుకుంటున్న చల్లా ధర్మారెడ్డిని ఓడించారు. పరకాలలో మరో చరిత్ర సృష్టించారు. అయితే, రేవూరి ప్రకాశ్ రెడ్డి అనూహ్యంగా రాజకీయ రంగ ప్రవేశం చేసి నర్సంపేటలో విజయబావూట ఎగుర వేశారు. మళ్లీ ఊహించని రీతిలో రేవంత్ రెడ్డి పిలుపు మేరకు పరకాల నుంచి పోటీ చేసి విజయం బీఆర్ ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిపై విజయం సాధించినరేవూరి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయారు.

అభివృద్ధి రుచి చూపించారు..

గతంలో నర్సంపేట అధ్వాన్నంగా ఉండేది. కనీసం రోడ్డు సౌకర్యం లేదు. సెంట్రల్ లైటింగ్ లేదు. ప్రజలు ఫ్లోరెడ్ సమస్యతో బాధపడేవారు. కానీ, 1994లో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచిన రేవూరి నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు వేశారు. రోడ్లను విస్తరణ చేపట్టి విశాలమైన రహదారులకు శ్రీకారం చుట్టారు. ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఫ్లోరైడ్ ప్రాజెక్టును నిర్మించారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు సురక్షితమైన నీరు అందించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారు.

అభివృద్ధి ఏజెండా..

రేవూరి ప్రకాశ్రెడ్డి విజన్ ఉన్న నేతగా గుర్తింపు ఉంది. గతంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నర్సంపేట నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. అక్కడి ప్రజలకు అభివృద్ధి రుచి చూపించారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు పరకాల నియోజకవర్గ ప్రగతి బాటలు వేస్తున్నారు. రేవూరికి ప్రజా ఏజెండానే తప్ప.. వ్యక్తిగత జెండాలు, ఏజెండాలు ఉండవు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుసాగుతున్న రేవూరి ఆయన నియోజకవర్గంలో ఏ ఊరికెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతారు. అయితే, సాధారణంగా రాజకీయ నాయకులంటే అధికారంలో ఉండగా.. రూ.కోట్లు కూడబెట్టకుంటారు. కానీ, రేవూరి మాత్రం అలా కాదు. ప్రతి పైసా ప్రజల సొత్తుగానే భావించి అభివృద్ధికి కేటాయిస్తారు. వ్యక్తిగతంగా కాకుండా.. ప్రజా ప్రయోజనాలకు పెద్దపీట వేస్తారు రేవూరి.

లక్ష్యసాధనకు కష్టపడాలి

- పోలీస్ కమిషనర్అంబర్ కిషోర్ ఝా
- హనుమకొండలో మెగా జాబ్ మేళా

నియామక పత్రాన్ని అందజేస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షర దర్బార్, హనుమకొండ : యువత లక్ష్యసాధనకు కష్టపడి పనిచేయాలని, అప్పుడే ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో టీఎంఐ ఫౌండేషన్ సహకారంతో శనివారం హనుమకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకు నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉదయం పది గంటలకు ప్రారంభమైన మెగా జాబ్ మేళాకు ముందుగా అన్ లైనులో పేర్లు నమోదు చేసుకున్న యువత పెద్ద సంఖ్యలో తరలి వచ్చింది. ఇరవైకి పైగా వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించి, ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. వెయ్యి కిలో మీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభం అవుతుందని అన్నారు. యువత ఖాళీగా ఉండకుండా లక్ష్యసాధనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని అన్నారు. అనంతరం జాబ్ మేళాలో పాల్గొన్న యువతకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారీ, టీఎంఐ ఫౌండేషన్ చైర్మన్ మురళీధరన్, ఏసీపీలు దేవేందర్రెడ్డి, తిరుమల్, ఇన్ స్పెక్టర్లు సతీష్, సంజీవ్, సత్యనారాయణ రెడ్డి, షూకూర్, కేడీసీ ప్రిన్సిపాల్రాజిరెడ్డి, టీఎంఐ ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణతో పాటు వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన రంజిత్ రెడ్డి



అక్షర దర్బార్, నెక్కొండ : మండలంలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన ఎర్ర సాంబయ్య కుమార్తె సాయి ప్రసన్న- ప్రదీప్ చంద్ర వివాహ వేడుకకు పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, నాయకులు కుసుమ చెన్నకేశవులు, రావుల మహిపాల్ రెడ్డి, తమ్మిశెట్టి సాంబయ్య, బక్కి నరేష్, మాదరపు వంటి, వడ్డే సురేష్ ఉన్నారు.

కరీంనగర్ లో.. రూ.6 కోట్ల నగదు సీజ్

- ప్రతిమ హోటల్ లో తనిఖీలు
- పోలీసులు, ఐటీ అధికారులతో కలిసి సోదాలు..

అక్షర దర్బార్, కరీంనగర్ : ఎన్నికల వేళ తెలంగాణ పోలీసులు అప్రమత్తమవుతున్నారు. నగదును తరలించే అవకాశం ఉన్న నేపథ్యంలో సోదాలకు దిగింది. తాజాగా కరీంనగర్ సిటీలోని ప్రతిమ మల్టిప్లెక్స్ హోటల్ లో తనిఖీలు చేపట్టారు పోలీసులు, ఐటీ అధికారులతో కలిసి సోదాలు చేయగా.. రూ. 6 కోట్ల నగదు పట్టుబడింది. ఇందుకు సంబంధించిన ప్రాథమిక వివరాలను కరీంనగర్ ఏసీపీ నరేందర్ వెల్లడించారు. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత 1.30 గంటల సమయంలో ఈ సోదాలు జరిగాయి. ఈ హోటల్ బీఆర్ఎస్ కు చెందిన మాజీ ఎంపీ బంధువుదిగా గుర్తించారు. మొత్తం 6,67,32,050 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. నగదుకు సంబంధించిన సరైన పత్రాలు లేవని పోలీసులు వెల్లడించారు. పూర్తి విచారణ తర్వాత వివరాలను వెల్లడిస్తామని పేర్కొన్నారు.

ఉదయం వరకు సోదాలు..

కరీంనగర్ ఏసీపీ ఆధ్వర్యంలో ఈ సోదాలు జరిగాయి. పోలీసులను మోహరించి మల్టీప్లెక్స్ లో తనిఖీలు నిర్వహించారు. అట్టపెట్టెల్లో తరలించేందుకు సిద్ధం చేసిన ఆరు కోట్ల 65 లక్షల నగదు సీజ్ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం ఉదయం వరకు కూడా ఈ తనిఖీలు జరిగాయి. అయితే ఈ డబ్బు ఎవరిది?.. ఎక్కడి నుంచి వచ్చింది?.. ఎటు తీసుకు వెళ్తున్నారనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.ఈ హోటల్ లో కార్యాలయం నుంచే బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీ రాజకీయ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ డబ్బు, సదరు ఎంపీకి చెందినదేనా అన్న వార్తలు వినిపిస్తున్నాయి. మరికొద్దిగంటల్లో ఎన్నికల షెడ్యూల్ వెలువడుతున్న తరుణంలో.. భారీ మొత్తం క్యాష్ సీజ్ చేయటం సంచలనంగా మారింది. సోదాల్లో దొరికిన 6 కోట్ల 65 లక్షల నగదు సీజ్ చేశామని, పట్టుబడ్డ డబ్బులను కోర్టులో డిపాజిట్ చేస్తామని పోలీసులు వెల్లడించారు. ఆధారాలు ఉంటే విడుదల చేస్తామన్నారు.

మోగిన నగారా!

- తెలంగాణలో లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల..
- మే 13న పోలింగ్.. జూన్ 4న కౌంటింగ్..
- కంటోన్మెంట్ ఉప ఎన్నిక కూడా..

అక్షర దర్బార్, హైదరాబాద్ : తెలంగాణలో ఎన్నికల నగారా మోగింది. ఉపఎన్నిక, లోక్ సభ షెడ్యూల్ ను ప్రకటించింది. మే 13న పోలింగ్ జరగగా, జూన్ 4 కౌంటింగ్ చేయనున్నారు. దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఉపఎన్నికలు, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, లోక్సభ ఎన్నికలకు ఈసీఐ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్తో పాటు లోక్సభ ఎన్నికల షెడ్యూల్ను ప్రకటించింది. దీంతో పాటు తెలంగాణలోని కంటోన్మెంట్ నియోజకవర్గానికి కూడా ఉపఎన్నిక నిర్వహించనున్నారు. తెలంగాణలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉపఎన్నికతో సహా 17 లోక్ సభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది.

తెలంగాణ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్..

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యింది. ఏప్రిల్ 18న నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ ఏప్రిల్ 25, నామినేషన్లు ఉపసంహరణ ఏప్రిల్ 29, నామినేషన్ పరిశీలన ఏప్రిల్ 26, పోలింగ్ తేదీ మే 13, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందని ప్రకటించారు.

తెలంగాణలో ఉపఎన్నిక

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. దీంతో ఇక్కడ ఉపఎన్నిక నిర్వహణకు ఈసీఐ షెడ్యూల్ ప్రకటించింది. నాలుగో షెడ్యూల్ లో తెలంగాణలో ఉపఎన్నిక నిర్వహించనున్నారు. ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల	- ఏప్రిల్ 18
నామినేషన్ కు చివరి తేదీ	-ఏప్రిల్ 25
నామినేషన్ పరిశీలన	-ఏప్రిల్ 26
నామినేషన్ ఉపసంహరణ	-ఏప్రిల్ 29
పోలింగ్ తేదీ	- మే 13
కౌంటింగ్	-జూన్ 4

ఏనుగు దిగి.. కారు వైపు..

- బీఎస్పీకి ఆర్ఎస్పీ రాజీనామా
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్తో భేటీ..
- నాగర్ కర్నూల్ నుంచి పోటీ చేసే అవకాశం..



అక్షర దర్బార్, హైదరాబాద్ : బీఎస్పీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుడ్ బై చెప్పారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ సామాజిక మాధ్యమంలో ప్రకటించారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన పనిచేశారు. ఇటీవల బీఎస్పీ, బీఆర్ఎస్ పొత్తులో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలకంగా వ్యవహరించారు. బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తులపై బీజేపీ బెదిరింపులకు పాల్పడుతోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పొత్తు వెనక్కి తీసుకోవాలని మాయావతిపై ఒత్తిడి తెస్తోందని ఆయన ఆరోపించిన విషయం విధితమే.. కాగా, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్తో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భేటీ అయ్యారు. త్వరలో ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. ఆయన నాగర్ కర్నూల్ అభ్యర్థి బీఆర్ఎస్ నుంచి పోటీ చేయనున్నట్లు సమాచారం..

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ..

అక్షర దర్బార్, ఏటూర్ నాగారం : తాడ్వాయి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించిన 50 చెక్కులను లబ్ధిదారులకు మంత్రి సీతక్క పంపిణీ చేశారు.



చెక్కులను అందిస్తున్న మంత్రి సీతక్క

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

మహిళల ఆర్థికాభివృద్ధికి సంపూర్ణ సహకారం

రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి దనసరి అనసూయ సీతక్క

అక్షర దర్బార్, ములుగు : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి దనసరి అనసూయ సీతక్క ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, రూ.10 లక్షల వ్యయంతో ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణం, చిన్న గుంటూరుపల్లెలో రూ.5 లక్షలతో సీసీ రోడ్లు, కాసిందేవిపేట గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం వేంకటాపూర్ మండలం లోనిలక్ష్మి దేవిపేట భూర్గు పేట గ్రామం మధ్యలో ఉన్న బొదర వాగు పై కోటి పదిహేను లక్షల రూపాయల నిధులతో హై లెవల్ నుతన వంతెన నిర్మాణ పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం అందించమని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందని, పెండింగ్ లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాది మురక్ చేక్కు లను ఈ రోజు అందించడం జరిగిందని అన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లానే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఆన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాగూర్ల..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణానికి చెందిన బాలోజు వెంకట్ నారాయణ తండ్రి బాలోజు రాజమౌళి (80) శనివారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. కాగా, ఆయన భౌతిక కాయాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి

కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

- **నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి**
- **పలు గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

అక్షర దర్బార్, దుగ్గొండి : గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చేపల బండ, గోప్రియ తండా, గిర్నిబావి, చలపరి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టుకుంటుందన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

- **బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే**
- **అధికారులకు ఎన్నికల నియమావళిపై అవగాహన**

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

అక్షర దర్బార్, వరంగల్: ఎన్నికల కమిషన్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఏఆర్ఓ, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అవగాహనపై అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఆర్వో పాల్గొని సమర్థవంతంగా నిర్వహించడానికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన 24 గంటల్లో బల్దియా పరిధిలోని నియోజక వర్గాల పరిధిలో గల ప్రభుత్వ విశ్రాంత గృహాలు, పాఠశాలలు, విద్యా సంస్థలపై ఉన్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, బ్యానర్లు, పోస్టర్లు, పెయింటింగ్ లు వెంటనే తొలగించాలని, పరకాల నియోజకవర్గానికి చెందిన 3 డివిజన్లు, వర్ధన్నపేటకు చెందిన 13 డివిజన్లు, వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజక వర్గాల్లో మొత్తం డివిజన్లు బల్దియా పరిధిలోకి వస్తాయని అన్నారు. కోడ్ అమలులోకి వచ్చిన 48 గంటల్లో పబ్లిక్ స్థలాలు, పార్క్ లు, సమావేశ స్థలాల్లో పార్టీలకు చెందిన రాతలు, పెయింటింగ్స్ గోడలపై ఉంటే వెంటనే సున్నం వేయించాలని చెప్పారు. ముఖ్య ఆరోగ్యాధికారి, శానిటరీ సూపర్ వైజర్ లు సమన్వయం చేసుకొంటూ అట్టి రాతలు తొలగించేలా చూడాలని, 72 గంటల్లో పబ్లిక్ స్థలాల్లో, ప్రైవేటు ప్రాపర్టీస్, అపార్ట్మెంట్ లు, సూపర్ మార్కెట్ లు, షాపింగ్ మాల్స్, ప్రైవేటు పాఠశాలలపై రాజకీయ పార్టీలకు చెందిన సమాచారం తొలగించాలని, బిల్ కలెక్టర్లు, శానిటరీ సూపర్ వైజర్ లు, శానిటరీ జవాన్ లు, బిల్డింగ్ ఇన్ స్పెక్టర్లు యూనిట్ గా ఏర్పడిన ఇందులో ఆర్ఐలు, ఆర్ఓలు కూడా ఉంటారని తెలిపారు. టిపిబిఓలు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని, వీరి పై అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, డిప్యూటీ కమిషనర్ ల పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి అమలు సందర్భంలో క్షేత్ర స్థాయిలో సమస్యలు ఎదురైతే అధికారులను సంప్రదించాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సుమారు 2 నెలల వరకు అమలులో ఉంటుందని, క్లాజ్ –6 ఎంసిసి ప్రకారం నగరంలోని ప్రభుత్వ ప్రైవేటు భవనాల గోడల పై ఉన్న రాజకీయ పార్టీ సంబంధ రాతలను తొలగించాల్సి ఉంటుందని అన్నారు.

గత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలో సుమారు 8నుంచి9 వేల బ్యానర్లు, పోస్టర్లు తొలగించామని, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని, స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలకు మినహాయింపు ఉంటుందని అశ్విని తానాజీ వాకడే అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనుసుర్ రషీద్, సిఎంహెచ్ ఓ డా.రాజేష్ వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, డిఎఫ్ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ రవీందర్, డిసిపి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కవితకు రిమాండ్..

- **ఏడు రోజుల కస్టడీకి గ్రీన్ సిగ్నల్**
- **ఈ నెల 23 వరకు ఈడీ కస్టడీలోనే..**
- **బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్**

అక్షర దర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బిగ్ షాక్ తగిలింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన కవితను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ హాజరుపరిచింది. కస్టడీ ఇవ్వాలని ఈడీ అధికారులు కోర్టును కోరగా.. 7 రోజుల పాటు కస్టడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కవిత ఈ నెల 23 వరకు ఈడీ కస్టడీలోనే ఉండనున్నారు. హైదరాబాదులోని కవిత నివాసంలో అరెస్ట్ చేసిన ఈడీ... ఢిల్లీకి తరలించింది. శనివారం ఉదయం వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం.. రౌజ్ అవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టింది. కవితకు మార్చి 23వ వరకు రిమాండ్ విధిస్తూ కోర్టు ఆదేశాలను జారీ చేసింది.

అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎంపీపీ

మల్లారంలో అభివృద్ధి పనులు ప్రారంభం

అక్షర దర్బార్, మల్హార్ : మండలంలోని మల్లారం గ్రామంలో రూ. 29 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎంపీపీ చింతలపల్లి మలహార్ రావు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అవిర్నేని ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ చేప్యాల రామారావు, గ్రామ అధ్యక్షులు నెరేడుగొమ్మ రాజేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు లింగన్నపేట మురళి, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అవిర్నేని రూపేష్ రావు, మాజీ ఎంపీటీసీ భూక్య రాజునాయక్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగన్నపేట రమేష్, మాజీ వార్డు సభ్యులు మేకల రాజయ్య, లింగన్నపేట శ్రీధర్, రెవెల్లి లింగయ్య, అబ్దుల్ హాకీం, నాయకులు ముక్కెనవేన ఐలయ్య, గంగదారి సమ్మయ్య, బలరాం, చింతల మల్లేష్, రాజ సమ్మయ్య, బొంద్యాలు, చెద రామయ్య, చాట్లపల్లి సమ్మయ్య, రవి, హరికృష తదితరులు పాల్గొన్నారు..